# గిరిజనుల కలను సాకారం చేసిన కేసీఆర్

- నేరడిగొండ జడ్పీటీసీ జాదవ్ అనిల్
- రాజురాలో పోడు పట్టాల పంపిణీ

నేరడిగొండ, జూలై 6 : ఎన్నో ఏళ్ల గిరిజనుల కలను సీఎం కేసీఆర్ సాకారం చేశారని జడ్పీటీసీ జాదవ్ అనిల్ అన్నారు. మండలంలోని రాజురా గ్రామంలో గురువారం గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. పోడు భూముల పట్టాలు పొందిన వారి ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ అవుతాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ అనూష బాయి, ఉపసర్పంచ్ విజయ, నాయకులు జాదవ్ వసంత, పంచాయతీ కార్యదర్శి నవీన్, మాజీ సర్పంచ్ సాహాయిరాం, గ్రామ పెద్దలు కాశీరాం, ఉత్తమ్, స్వరాజీ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



నేరడిగొండ : రాజురాలో గిరిజన రైతులకు పోడు పట్టాలు అందజేస్తున్న జడ్పీటీసీ జాదవ్ అనిల్



బోథ్ : పోడు భూముల పట్టాలు అందజేస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, జూలై 6 : సోనాల మండలంలోని దేవులనాయక్ తండా, చింతల్‌బోరి, పార్డి(కే), పార్డి(బీ), వజ్జర్, కేశవ్‌గూడ గ్రామాల గిరిజన రైతులకు ఎంపీపీ తుల శ్రీనివాస్ పోడు భూముల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరి వికాసం కింద బోర్లు వేయించుకొని మూడు కాలాల పంటలను పండించుకుంటూ ఆదివాసులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామస్తులు కొత్తగా ఏర్పడిన మండలంలో మొట్టమొదటిసారిగా పోడు భూముల పట్టాలు, అందుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కేశవ్‌గూడ గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి రూ.5 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎంపీపీ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు ప్రశాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

నేరడిగొండ, జూలై 6 : వడూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన సయ్యద్ అహ్మద్ నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదె సమత, ఉపసర్పంచ్ ఫయాజ్, గ్రామ పెద్దలు గాదె శంకర్, చంద్రశేఖర్, రాఘవులు, ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు గంగాధర్, రాకేశ్ కుమార్, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరకులు అందజేత

నేరడిగొండ, జూలై 6 : చించోలి గ్రామానికి చెందిన కుడిమెత జంగు బాయి కుమారుడు భీంరావ్‌కు ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్, నేరడిగొండ ఎస్ఐ సాయన్న ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరకులు అందజేశారు. ఇటీవల చించోలి గ్రామానికి చెందిన జంగుబాయిని కొందరు దుండగులు గుడిహత్నూర్ మండలం ధనోర గ్రామంలో లైంగికదాడికి పాల్పడి హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న సీఐ బాధిత జంగుబాయి కుమారుడిని పరామర్శించారు. భీంరావ్ ముందుగానే తండ్రి, ఇటీవల తల్లి మరణించడంతో అనాథ మిగిలాడు. అయితే బాధితుడికి సాయంగా సరుకులు అందించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు శ్రీనివాస్, భీంరావ్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

బజార్‌హత్నూర్, జూలై 6 : సైబర్ నేరాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని బోథ్ సీఐ కిరణ్‌కుమార్ అన్నారు. బజార్‌హత్నూర్ మండలం భోస్రా గ్రామంలోని సీఐ కిరణ్‌కుమార్ గ్రామస్తులకు సైబర్ నేరాలు, గంజాయి, పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నందికేశ్వర్, ఎంపీటీసీ గజానంద్, ఎస్ఐ ముజాయిద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

కుభీర్, జూలై 6 : కొత్త కొత్త విధానాలతో సైబర్ నేరగాళ్లు ప్రతి రోజూ ఎందరినో మోసగిస్తూ న్నారని ఇలాంటి వాటి బారిన పడకుండా జాగ్రత్త పడాలని కుభీర్ పోలీస్ కానిస్టేబుల్ భాస్కర్ సూచించారు. గురువారం నిగ్వ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు-వాటి నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# మంత్రిని కలిసిన మామిడిగూడ గ్రామస్తులు



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి మొక్క అందజేస్తున్న మామిడిగూడ గ్రామస్తులు

బోథ్, జూలై 6 : మండలంలోని పార్డి(కే) గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడ గ్రామస్తులు గురువారం నిర్మల్‌లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ మెస్రం కాశీరాం, దేవారి ఆత్రం, నాగోరావ్, మెస్రం లాలూరామ్, సెడ్మాకి గణపతి, జుగ్నాక్ ధర్మ, ఐటీడీఏ డైరెక్టర్ మెస్రం భూమన్న పాల్గొన్నారు.

## బీసీ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

తాంసి, జూలై 6 : జిల్లా బీసీ కమిటీ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఎన్నుకుంటున్నామని మండల సంక్షేమ సంఘం కన్వీనర్ ఎక్కలాగిరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం గోట్కూరి గ్రామంలో మండల కమిటీ నేతృత్వంలో బీసీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అగ్గు మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, కార్యదర్శిగా సునీల్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కో కన్వీనర్లు కౌడాల మహేందర్, రాఘువేంద్ర, బీసీ నేతలు చిలుక దేవీదాస్, రవి, భగువాండ్లు పాల్గొన్నారు.



గోట్కూరిలో బీసీ సంఘం గ్రామ కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న నేతలు

## విద్యార్థులకు నగదు అందజేత




విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు

ఇచ్చోడ, జూలై 6: ఆర్థిక అక్షరాస్యత క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయిలో 3వ స్థానంలో నిలిచిన ఇచ్చోడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు వైష్ణవి, సుప్రియలకు ప్రధానోపాధ్యాయుడు ఉదయ్‌రావ్, ఎస్‌బీఐ జిల్లా సీఎస్సీ మేనేజర్ రాహుల్ క్రమే చేతుల మీదుగా రూ.7 వేల నగదుతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి, మహేందర్, సంతోష్, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



పిండి మిల్లును ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ దావులే బాలాజీ

ఉట్నూర్ రూరల్, జూలై 6 : మహిళలు ఆర్థికంగా ఎదగాలని వైస్‌ఎంపీపీ దావులే బాలాజీ అన్నారు. శ్యాంపూర్ గ్రామంలో మహిళ శక్తి మండల సమాఖ్య వారి సహకారంతో తెలంగాణ గ్రామీణ బ్యాంకు శ్యాంపూర్ వారి ఆర్థిక సహాయంతో పీఎంఎఫ్‌ఎంఈ పథకం కింద రూ.2.50లక్షలతో ఏర్పాటు చేసిన పిండి మిల్లును ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండాల మల్లిక, మాజీసర్పంచ్ జగదీశ్, ఐకేపీ ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు.

## సీఐకి సన్మానం



సీఐని సన్మానిస్తున్న నాయకులు

ఉట్నూర్, జూలై6: ఉట్నూర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణను గురువారం కార్యాలయంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు అరికెల్ల అశోక్ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో సభ్యులు సాడిగె రాజగోపాల్, శ్యాంసుందర్, గోపాల్ సింగ్, లింగన్న, అంజన్న, రమేశ్, భీమన్న, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్‌రాం వర్ధంతి

కుభీర్, జూలై 6 : కుభీర్‌లోని ఎస్సీ కాలనీలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రాం వర్ధంతిని గురువారం బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల బీఆర్ఎస్ నాయకులు కాశీనాథ్, బాబు, నాయకులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణుల కుల వృత్తిని కాపాడాలి

ఉట్నూర్, జూలై 6: నాయీబ్రాహ్మణుల కుల వృత్తిని ఇతరులు చేయడం ద్వారా చాలా నష్టాన్ని చవిచూడాల్సి వస్తున్నదని ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు గర్వకుర్తి వెంకటేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రెస్‌భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత కరెంట్ ఇస్తూ కులవృత్తులను ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. ఈ వృత్తిని ఇతరులు పనులు చేయడం ద్వారా తమ ఉనికిని కోల్పోతున్నామన్నారు. తమ వృత్తిని ఇతరులు చేయకుండా జీవో జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి అధ్యక్షుడు నగేశ్, నాయకులు దశరథ్, వెంకటేశ్, ప్రవీణ్, సచిన్, వెంకటరమణ పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

నార్నూర్, జూలై 6 : సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జీసీడీవో ఛాయ అన్నారు. గురువారం మండలంలోని జామడ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదుల్లో విద్యాబోధన, భోజనం వడ్డించే విధానంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ చెన్రూ, ఉపాధ్యాయులు హరిచంద్, గంగారాం, పుష్పలత, రాజ్యలక్ష్మి, రవీందర్, సుజాత, పీడీ విశ్వనాథ్, విద్యార్థినులు ఉన్నారు.